# Telephone conversation between Prime Minister and President of USA

June 02, 2020

---

# ప్రధాన మంత్రి మరియు యూఎస్ఏ అధ్యక్షుడు మధ్య టెలిఫోన్ సంభాషణ

జూన్ 02, 2020

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అధ్యక్షుడు, గౌరవనీయ డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేడు టెలిఫోన్‌లో సంభాషించారు.

గ్రూప్ ఆఫ్ సెవెన్ (జీ-7)కు అమెరికా అధ్యక్షత గురించి అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడారు, అలాగే భారత్ సహా ఇతర ప్రధాన దేశాలను చేర్చుకునే విధంగా ఈ కూటమి ప్రస్తుత సభ్యత్వ పరిధిని విస్తరించాలన్న ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు. యూఎస్ఏలో జరగనున్న తదుపరి జీ-7 సదస్సుకు రావాల్సిందిగా ప్రధాన మంత్రి మోదీని ఈ సందర్భంగా ఆయన ఆహ్వానించారు.

అధ్యక్షుడు ట్రంప్ వినూత్న మరియు దూరదృష్టితో కూడిన విధానాలను ప్రధాన మంత్రి మోదీ ప్రశంసించారు, కోవిడ్ తదనంతర ప్రపంచంలో నెలకొనే వాస్తవికతకు అనుగుణంగా కూటమిని విస్తరించాల్సిన అవసరం ఉందన్న వాస్తవాన్ని ఆయన అంగీకరించారు. ప్రతిపాదిత సదస్సు విజయవంతం అయ్యేందుకు యూఎస్ ఇంకా ఇతర దేశాలతో కలిసి పనిచేయడం భారత్‌కు ఆనందదాయకం అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

యూఎస్‌లో ప్రస్తుతం నెలకొన్న పౌర ఆటంకాలకు సంబంధించి ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు, సాధ్యమైనంత త్వరగా ఈ పరిస్థితులకు ఒక పరిష్కారం లభించాలని ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇరు దేశాల్లో కోవిడ్-19 పరిస్థితులు, భారత్-చైనా సరిహద్దు పరిస్థితి, అలాగే ప్రపంచ ఆరోగ్య సంస్థలో సంస్కరణల ఆవశ్యకత వంటి ఇతరత్రా ప్రస్తుత అంశాలపై కూడా ఇరు నేతలు అభిప్రాయాలను పంచుకున్నారు.

ఈ ఏడాది ఫ్రిబ్రవరిలో తన భారత్ పర్యటనను అధ్యక్షుడు ట్రంప్ ఆత్మీయంగా గుర్తుచేసుకున్నారు. అనేక విషయాల్లో చిరస్మరణీయమైన మరియు చరిత్రాత్మకమైన పర్యటనగా ప్రధాన మంత్రి మోదీ దీన్నిపేర్కొన్నారు, అలాగే ద్వైపాక్షిక సంబంధాల్లో నూతనోత్తేజానికి దోహదం చేసిందని కూడా అభిప్రాయపడ్డారు.

అపూర్వమైన ఆత్మీయతతో మరియు నిష్కల్మషంగా జరిగిన ఈ సంభాషణ భారత్-యూఎస్ విశిష్టమైన సహజ బంధం, స్నేహం, ఇరు నేతల మధ్య పరస్పర గౌరవాన్ని ప్రతిబింబించింది.

**న్యూఢిల్లీ**
**జూన్ 02, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.